విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 27 మార్చి 2026

# జనగణన ప్రణాళికలకు మార్గదర్శి.... డిఆర్ఓ మాలోల

అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
జనగణన ప్రక్రియ ప్రజల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే ప్రణాళికలకు మార్గదర్శిగా నిలుస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మాలోల తెలిపారు.

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి విడతలో చేపట్టే ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియకు సంబంధించి రెండు మరియు మూడవ బ్యాచ్ లకు అవగాహన శిక్షణ తరగతులను డిఆర్ఓ మాలోల గురువారం ఉదయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న శిక్షకులు క్షేత్రస్థాయిలో నియమించిన ట్రైనర్లకు ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియ ప్రాధాన్యతను అర్థమయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక వివరాలు సేకరించడం జరుగుతుందని భవిష్యత్ కాలంలో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఇది ఎంతో దోహదపడుతుందన్న విషయాలను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు గుర్తించాల్సి ఉంటుందన్నారు. అలాగే జనాభా గణాంకాల ఆధారంగా మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, పన్నుల ప్రణాళికలు సమర్థవంతంగా అమలయ్యే అవకాశం ఉంటుందన్నారు. పట్టణ గ్రామస్థాయిలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియ పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని డిఆర్ఓ సూచించారు.

మే నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు తొలి విడతగా జిల్లాలో ఇండ్ల జాబితా తయారీ మరియు ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియ ప్రజలకు అందుబాటులో ఉంటుంది.




ఈ కార్యక్రమంలో సెన్సెస్ విభాగం డిప్యూటీ తహసిల్దార్ మధుసూదనరావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఎస్ఓ గిరిధర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు మాస్టర్ ట్రైనర్లు జివిఎల్ఎన్ ప్రసాద్, కిరణ్, సెన్సెస్ విభాగం అధికారులు మోహిత్ వర్మ, లక్ష్మీ కళ, మోహన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ జయంతిని అధికారికంగా నిర్వహించండి
## ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రజా సంఘాల వినతి



అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చూడాలని..ప్రజా సంఘాలు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎమ్మెల్యే దగ్గుపాటికి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద అర్జీలు ఇచ్చారు. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డుల, పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులకు సూచించారు. మరికొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ లో ఇచ్చిన అర్జీలకు ఇప్పటికే 80శాతానికి పై పరిష్కారం చూపించామన్నారు. ప్రభుత్వం కొన్ని విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని.. ఆ నిర్ణయాల ద్వారా మరిన్ని అర్జీలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరోవైపు భారత్ బహుజన ఫ్రంట్ ప్రతినిధులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. జిల్లాలో విశేషమైన సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులైన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి ఏప్రిల్ 9వ తేది నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలందించిన ఫాదర్ ఫెర్రర్ కు ఘన నివాళి అర్పించేలా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవల్ని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఆర్డీటీ సంస్థ అంటే విశేషమైన గౌరవం ఉందన్నారు. ఇప్పటికే ఆర్డీటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించిందని.. ప్రస్తుతం ఫాదర ఫెర్రర్ జయంతిని అధికారికంగా నిర్వహించే ఆయనకు మరింత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ లు రాజారావు, కాయగూరల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కిడ్నాప్ అయిన బాలుడు హత్య








యాడికి, మార్చి 26 (అనంత ప్రభ)
యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో నిన్న మొన్న వరకూ ఏడేండ్ల బాలుడి నవ్వులతో ఉన్న గ్రామం, ఆ బాలున్ని చూసి ఏ పెద్దవాడికైనా చిరునవ్వొచ్చేది.
అదే హేమచంద్ర గురువారం
కుందనకోట కొండ గుట్టల్లో శవంగా మారి కనిపించడంతో గ్రామమంతా గుండెలు బగ్గుమన్నాయి. బుధవారం మధ్యాహ్నం కిడ్నాప్ కి గురైన బాలుడు హేంచంద్ర గురువారం ఉదయానికి కొండగుట్టలో శవమై కనిపించాడు. కిడ్నాప్ చేసిన దుండగుడు ఆ పసి బాలుడిని కొండగుట్టలోకి వెళ్లి అతి కిరాతకంగా చంపి రాళ్లతో కప్పి ఏమీ తెలియని అమాయకంగా బాలుని తల్లిదండ్రులతోపాటు స్టేషన్కు వచ్చి పిల్లోడు కనపడడం లేదు అంటూ నమ్మించి మోసం చేసిన ఆ దుండగుడు బాలుని సొంత బావ నిట్టూరు గ్రామానికి చెందిన సర్వేశ్. హేంచంద్రకు ముగ్గురు అక్కలు పెద్దక్క దాదాపు ఒకటిన్నర సంవత్సరం క్రితం సర్వేశ్ ను ప్రేమ వివాహం చేసుకున్నది. వివాహం అనంతరం కొన్ని నెలల కిందట నుంచి డబ్బు ఇవ్వాలంటూ బాలుని తల్లిదండ్రులను ఒత్తిడి చేసే వాడని స్థానికులు చెప్తున్నారు. కేవలం డబ్బు కోసమే ముక్కు పచ్చలారని పసి బాలుని అతికిరాతకంగా చంపడం చాలా హేయ-మైన చర్యగా గ్రామస్తులు మండలంలోని చుట్టుపక్కల గ్రామస్తులు కూడా విషాదంతో ఆవేదన వ్యక్తం చేశారు. బాలుని కిడ్నాప్ అయిన సమయం నుంచి తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి యాడికి సీఐ శ్రీనివాసులు తాడిపత్రి, పప్పూరు, వడుగూరు సిఐలు, ఎస్ఐలు వారి సిబ్బంది మరియు గ్రామస్తులు కూడా బుధవారం రాత్రంతా వెతికిన ఆ చిన్నారి జాడ ఏమి లేకపోయింది. అయితే గురువారం ఉదయం యాడికి మండలం కుందనకోట కొండగుట్టల రాళ్ల మధ్య పడి ఉన్న చిన్నారి మృతదేహం చూసిన క్షణం
ఆ ఊరూ, ఆ వీధులూ, ఆ ఇళ్లూ ఒక్కసారిగా నిశ్శబ్దమయ్యాయి. కొంతకాలం క్రితం తన సొంత అక్కను ప్రేమించి వివాహం చేసుకున్న బావ సర్వేశ్ ఈ కిరాతకానికి కారణమని తెలుసుకొని డబ్బుకోసం, బంధం మర్చిపోయి ఏడేండ్ల పసికందును కిడ్నాప్ చేసి హత్య చేయడంతో హేంచంద్ర తల్లి రోదనలు వింటే రాయి కూడా కరిగిపోవాలి. నా బంగారం, నా బుడ్డోడు ఎందుకీ శాపం అని విలపిస్తుంటే, తండ్రి గోడకు ఆనుకొని మౌనంగా కార్చే కన్నీళ్లు ఎవరి హృదయాన్ని అయినా పిండేస్తాయి. బాలుడి పెద్ద అక్క లలిత తన భర్త సర్వేశ్ ను కూడా ఇదే విధంగా చంపాలని కన్నీరు మున్నీరు అయింది. నిందితుడు సర్వేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, సీఐ శ్రీనివాసులు స్వయంగా గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు

## అనంతపురం నగరంలో తెల్లవారుజామున 5:30 కి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు



అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తెల్ల వారు జామున అనంతపురం కూటమి యం. యల్. ఏ. దగ్గుపాటి మరియు మునిసిపల్ కమీషనర్ కలసి అనంతపురం నగరం పర్యటన చేయడం జరిగింది.చెత్త ఎక్కడపడితే అక్కడ వేయటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
బైక్ పై మున్సిపల్ కమిషనర్ తో కలిసి నగరంలో పర్యటన

పవర్ ఆఫీస్ వద్ద ఉన్న 6వ సర్కిల్ మస్టర్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ
పారిశుధ్య కార్మికులు ఎంతమంది ఉన్నారని ఆరాబదిలీ వర్కర్లపై గత కొన్ని రోజులుగా ఫిర్యాదులు
రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కొంతమంది బదిలీ వర్కర్ల విధులు
అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బదిలీ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
గత వైసిపి ప్రభుత్వం లో ఇది అలవాటైందంటూ ఆగ్రహం
ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని పలు వీధుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి బైక్ పై పర్యటన
ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశం
పాతూర్ మార్కెట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ లో ఆకస్మిక తనిఖీ
కమిషనర్ తో కలిసి అన్న క్యాంటీన్ లో అల్పాహారం తిన్న ఎమ్మెల్యే
టిఫిన్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
ప్రజలు సహకరించకపోతే నగరం పరిశుభ్రంగా ఉండదన్న ఎమ్మెల్యే
చెత్తను వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే ఇవ్వాలని సూచన
గత ఐదేళ్లలో మేయర్, కార్పొరేటర్లు ఎప్పుడు జనంలోకి వచ్చింది లేదన్న ఎమ్మెల్యే
పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్ రెడ్డి మూసి వేయించాడని విమర్శలు
ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం కార్మికులు తింటున్నారన్న ఎమ్మెల్యే
అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చామన్న ఎమ్మెల్యే
నగరంలో మరిన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
పారిశుధ్యం మెరుగుపడాలంటే ప్రజల సహకారం అవసరం.. కమిషనర్ జశ్వంత్ రావు

## "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమం

అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం పట్టణంలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రామకృష్ణ గారు, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీ శ్రీరాములు గారు, అలాగే ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమంతు గారు మరియు సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు.
పాఠశాలలు మరియు కళాశాలల పరిసర ప్రాంతాల్లో (100 మీటర్ల లోపల) ఉన్న బడ్డీ కొట్టులు, కిరాణా దుకాణాలు తదితర వ్యాపార సంస్థలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుకాణదారులకు విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం చేయడం చట్టం ప్రకారం నేరం అని తెలియజేయడం జరిగింది. నియమాలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించబడినవి.
ఈ తనిఖీలలో ఎటువంటి మాదక ద్రవ్యాలకు సంబంధించిన పదార్థాలు




గుర్తించబడలేదు.
ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## అహుడా కార్యాలయంలో గ్రీవెన్స్...

అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శ్రీ.విష్ణు చరణ్‌బి.
ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశం...
అనంతరం అహుడ కార్యాలయంలో సమీక్ష సమావేశం...
అహుడ పరిధిలోని ఎంఐజి లేఔట్లలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయ కల్పన వేగవంతం చేయండి...
నగరంలో పింక్ టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలి...




అక్రమ లేఔట్ లపై పంచాయితీ కార్యదర్శులతో కలిసి కఠిన చర్యలకు ఉపక్రమించాలి...
అహుడ అధికార సిబ్బందిని ఆదేశించిన చైర్మన్ శ్రీ టీ.సీ.వరుణ్‌బి గారు, వైస్ చైర్పర్సన్ శ్రీ విష్ణు చరణ్‌బిపాలుగొన్నారు

